ప్రభాత
# సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

హైదరాబాద్
28-11-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి: 01
సంచిక: 86

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## రాజకీయాల్లో గెలుపోటములు సహజం



**మళ్లీ గెలుస్తాం...కెసిఆర్‌ను సిఎంను చేస్తాం**

**అసలు యుద్ధం 2028లో ఉంటుంది**

**తెలంగాణ భవన్‌లో వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

**హైదరాబాద్,పభాత సూర్య** రాజకీయాల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మళ్లీ గెలుస్తాం..అధికారంలోకి వస్తామని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపిలో

2లో

## అబద్ధాలకు అంబాసిడర్ కెటిఆర్

**అబద్ధపు ప్రచారాలతో ప్రజలు ఏమార్చే రకం**

**బిసి రిజర్వేషన్లపై చేస్తున్న వ్యాఖ్యలు సత్యదూరం**

**కెటిఆర్ వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టిన మంత్రి సీతక్క**



2లో



## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

**బతుకమ్మకుంట వ్యవహారం**

**డిసెంబర్ 5లోపు కోర్టు ఎదుట హాజరుకు ఆదేశం**

**హైదరాబాద్, ప్రభాత సూర్య** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంట వివాదంలో డిసెంబర్ 5వ తేదీ లోపు కోర్టు ఎదుట ప్రత్యక్షంగా హాజరు కావాలని ఏవీ రంగనాథ్‌ను ఆదేశించింది.



## మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

**నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!**

**మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు**

**హైదరాబాద్ ప్రభాత సూర్య** :తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత

2లో

### రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా

# డాక్యుమెంట్

**భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి**

**2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం**

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
- ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
- సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
- రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు.తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు.



తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో

2లో



## కుంభకోణానికి ఆస్కారమే లేదు

- ఇండస్ట్రీయల్ పాలసీప దుష్ప్రచారం
- పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని

2లో

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు
- పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం
- నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

## యువత వల్లే స్టార్టప్ విప్లవం

**ప్రపంచానికే ఆదర్శం మన యువత**

**దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు**

**మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్**

**ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు**



2లో

### కేసీఆర్ ఓఎస్డీని

## విచారించిన సిట్

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ**

**రెండు గంటల పాటు కొనసాగిన విచారణ**

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది.

# కుంభకోణానికి ఆస్కారమే లేదు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

(మొదటి పేజీ తరువాయి)

పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్

(మొదటి పేజీ తరువాయి)

సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :**భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ (Gen Z) తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

**హైదరాబాద్ ప్రభాత సూర్య :** సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా,



కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

లేకుంటే నాన్ బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేస్తామని హైకోర్టు హెచ్చరించింది. బతుకమ్మకుంట వ్యవహారంలో హైకోర్టుకు ఏవీ రంగనాథ్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఆయనపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బతుకమ్మకుంటలోని ప్రైవేట్ స్థలంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి మార్పులు చేర్పులు చేయవద్దంటూ ఈ ఏడాది జూన్12వ తేదీన కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉల్లంఘిం చారంటూ ఎడ్ల సుధాకర్ రెడ్డి అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ ప్రైవేట్ స్థలంలో ఎటువంటి చర్యలు తీసుకో వద్దంటూ ఆయన సూచించింది. అంతేకాకుండా వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలంటూ రంగనాథ్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది. కానీ కోర్టుకు హైడ్రా కమిషనర్ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే ఇప్పటికే ఇక్కడ సుందరీకరణ పనులు సాగాయి. పూర్వవైభవం తీసుకుని వచ్చారు. ఇటీవల సిఎం రేవంత్ తదితరులు కలిసి ప్రారంభించారు.

## మొదలైన పంచాయతీ

# ఎన్నికల సందడి..

ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది.

# రాజకీయాల్లో గెలుపోటములు సహజం

కల్వకుర్తిలో ఎన్టీఆర్ కూడా ఓడిపోయారని ఆయన గుర్తుచేశారు. అసలు యుద్ధం 2028లో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజల సమక్షంలో బయట పెడుదామని పిలుపు నిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు జరిగాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేటీఆర్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బానిసత్వం లేని ఒకే ఒక్క పార్టీ గులాబీ పార్టీ అని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 8 లక్షల ఎకరాలకు కేసీఆర్ సాగునీరు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. లక్ష్మీదేవిపల్లి 660 మీటర్ల ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులను కేసీఆర్ చేపట్టారని అన్నారు. గొలుసుకట్టు రిజర్వాయర్లను 90 శాతం పనులు పూర్తి చేశారని తెలిపారు. ఒక పంపును కూడా కేసీఆర్ ప్రారంభించారని చెప్పారు. పాలమూరు ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం తప్ప రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కరెంట్ కష్టాలతో ఎంతమంది చనిపోయారో మీకంతా తెలుసని కేటీఆర్ గుర్తుచేశారు. వైఎస్ హయాంలో ఉచిత కరెంట్ ఇచ్చినా.. ఆరు గంటలే ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ హయాంలో దొంగలు కొట్టే సమయంలో కరెంటు ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు రాలేదని రేవంత్ రెడ్డే చెప్పాడని అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ, సాగునీరు తెచ్చుకున్నామని తెలిపారు. రైతుకు పెట్టుబడి రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. మన పార్టీ నాయకుల అనైక్యతతోనే ఓడిపోయామని కేటీఆర్ అన్నారు. మనం చేసిన పనులు




సరిగ్గా చెప్పుకోలేదని తెలిపారు. సోషల్‌మీడియాలో చెప్పిన అబద్దాలను ప్రజలు నమ్మారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.93వేల కోట్ల ఖర్చు అయ్యిందని.. కానీ రాహుల్ గాంధీ వచ్చి రూ.లక్ష కోట్ల కుంభకోణం అంటే ప్రజలు నమ్మారని అన్నారు. ప్రజలు ఆరు గ్యారంటీల గారడిలో పడి మోసపోయారని తెలిపారు. కల్వకుర్తిలో ఆస్పత్రి లేదని ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మాట్లాడుతున్నాడని.. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ బాధ్యుడా అని నిలదీశారు. 420 హామీలను కాంగ్రెస్ నాయకులు తుంగలో తొక్కారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పుడు ఏం చేశావని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే ఫ్రీ బస్సు అంటున్నాడని తెలిపారు. మహిళలకు ఫ్రీ అంటూ పురుషులకు డబుల్ రేట్లు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రైతుబంధు ఎగ్గొట్టేసరికి కేసీఆర్ గుర్తుకొచ్చిండు అని కేటీఆర్ అన్నారు. ఏ ఊళ్లో అయినా పది మంది గుమిగూడితే.. తొందరగా కేసీఆర్‌ను తెచ్చుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వ్యాఖ్యానించారు.

# అబద్దాలకు అంబాసిడర్ కెటిఆర్

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 17 శాతానికి తగ్గించిందన్న బిఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క తిప్పికొట్టారు. అబద్దపు ప్రచారాలతో ప్రజలను ఏమార్చలేరని గట్టిగా జవాబు ఇచ్చారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్దాలకు అంబాసిడర్‌గా మారి కేటీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని బీసీలు విశ్వసించరని తెలిపారు. కేటీఆర్ ప్రచారం చేస్తున్నట్లుగా బీసీల రిజర్వేషన్‌లు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించి గొంతు కోసిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. 2014లో జరిగిన స్థానిక ఎన్నికల్లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు




కల్పించిందని.. కానీ 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించిందని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లను తగ్గించి తడిబట్టతో బీసీల గొంతు కోసింది బీఆర్ఎస్ అంటూ విరుచుకుపడ్డారు. ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదన్నారు. గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు చేశారని.. కానీ ఆ విధానాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. సర్పంచుల రిజర్వేషన్ల ఖరారుకు రాష్ట్రం యూనిట్‌గా కాకుండా మండలాన్ని యూనిట్‌గా తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. అందుకోసం ప్రత్యేకంగా డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా చెప్పిందని సుప్రీం తీర్పును మంత్రి గుర్తుచేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, దాని సిఫార్సు మేరకు మండలం యూనిట్‌గా సర్పంచుల రిజర్వేషన్ల నిర్ణయం జరిగిందన్నారు. ఆయా మండలాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీల జనాభాను బట్టి సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని తెలిపారు. అందుకే కొన్ని మండలాల్లో రిజర్వేషన్లు పెరిగినట్లుగా, మరికొన్ని మండలాల్లో తగ్గినట్లుగా పైకి కనిపిస్తున్నా, స్టేట్ యూనిట్‌గా చూస్తే ఎక్కడా రిజర్వేషన్లు తగ్గలేదని వెల్లడించారు. ఏ మండలంలో కూడా రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండరాదని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. రిజర్వేషన్ల ఖరారులో సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేశామని వివరించారు. సుప్రీం తీర్పును అపహాస్యం చేసినట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కుల గణన చేపట్టి పక్కాగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. కుల గణనలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం, బీసీ రిజర్వేషన్లపై సన్నాయి నొక్కులు నొక్కుతోందని వ్యాఖ్యలు చేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామని... అందుకోసం అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. అసెంబ్లీలో తీర్మానం చేశామని.. జంతర్ మంతర్‌లో స్వయంగా సీఎం నేతృత్వంలో ధర్నా చేపట్టామని మంత్రి అన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా, కాంగ్రెస్‌ను విమర్శిస్తూ బీజేపీ బీ టీంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ అమలు చేస్తోందన్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..




## ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్26:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం హత్నూర మండలం మంగాపూర్ లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండకడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. గత ఎన్నికల్లో మోసపూరితమైన హామీలు ఇచ్చి విస్మరించింద న్నారు.ఆరు గ్యారంటీల పేరిట అమాయక ప్రజలను మోసం చేశారన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కాంగ్రెస్ ఆడుతున్న నాటకమన్నారు ఇందిరమ్మ చీరలు మహిళా సంఘాలకు మాత్రమే ఇస్తూ మిగతా వారికి ఇవ్వడం లేదని మహిళా సంఘాలలో లేని ఆడపిల్లలకు కూడా ఇందిరమ్మ చీరలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు .రైతు బంధు పథకాన్ని నీరు గార్చీ రైతులను మోసం చేసిందన్నారు.సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ఏడాది గడిచినా ఇప్పటికీ పూర్తి స్థాయిలో రైతులకు రైతు బంధు వేయలేదన్నారు.రైతు రుణ మాఫీ కూడా పూర్తి స్థాయిలో మాఫీ చేయలేదన్నారు.కాబట్టి ప్రతి కార్యకర్త సైనికుకునికుల్లా పని చేసి బి ఆర్ ఎస్ బల పరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన తెలిపారు.అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులు చేస్తే బెదిరింపులకు లొంగకుండా కార్యకర్తలందరూ కలసి గట్టుగా ఉంది వారి బెదిరింపులను త్రిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమం లోమాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు,మాజీ జెడ్పీ టి సి పోట్ల చెరువుఆంజనేయులు,మాజీ ఎంపీ పి ఉపాధ్యక్షుడు చెన్న నర్సింలు,అంబటి అర్జున్,కాసాల మాజీ సర్పంచి రాం రెడ్డి,దేవులపల్లి మాజీ సర్పంచి,వీరేశ్ గౌడ్, జగదీష్,శేఖర్ గౌడ్,మల్లేశం ,మండల యువజన విభాగం నాయకుడు తుమ్మలపల్లి కిశోర్,మచ్చ నరేందర్,మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,కృష్ణా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




# సర్పంచ్ ఎన్నికలలో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి -దోనూరు వీరారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 27(ప్రభాత సూర్య):** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి ఆ యొక్క నిధుల కోసమే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికలకు వెళు తున్నాడు కావున నిధులు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు డిసెంబర్ మూడో తారీకు నుండి స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు వేయాలి కాబట్టి మన పార్టీ అభ్యర్థులందరూ అన్ని గ్రామాలలో సర్పంచులుగా వార్డు సభ్యులుగా బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా నాయకులు భాస్కర నరసింహ, వంగరి రఘు, దాసోజు వెంకటాచారి, ఆత్కూరి రాములు,తంగళ్ళ సత్తయ్య,నందగిరి జగత్ కుమార్, కుకుడాల మహేందర్ రెడ్డి, కుకుడాల మహేందర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,కట్కూరి లక్ష్మీ, వెంకటేష్ గౌడ్, ఎలిజాల శీను, సుర్వి వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శిలు జక్కర్తి నరసింహ, నర్రి లక్ష్మీనరసింహ, కోడూరు బీరప్ప, గుండె మల్లేష్ యాదవ్, పార్టీ నాయకులు సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బద్దం యాదయ్య గౌడ్, వంటల గణేష్ యాదవ్, సుర్వి లింగస్వామి గౌడ్, ముత్యాల లింగస్వామి యాదవ్, సుర్వి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ట్టుగా ఉంది వారి బెదిరింపులను త్రిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు,మాజీ జెడ్పీ టి సి పోట్ల చెరువుఆంజనేయులు,మాజీ ఎంపీ పి ఉపాధ్యక్షుడు చెన్న నర్సింలు,అంబటి అర్జున్,కాసాల మాజీ సర్పంచి రాం రెడ్డి,దేవులపల్లి మాజీ సర్పంచి,వీరేశ్ గౌడ్, జగదీష్,శేఖర్ గౌడ్,మల్లేశం,మండల యువజన విభాగం నాయకుడు తుమ్మలపల్లి కిశోర్,మచ్చ నరేందర్,మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి,కృష్ణా గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వాక్సిండో యూనిట్.....

### 2030 నాటికి పౌల్ట్రీ వ్యాక్సిన్ హబ్‌గా హైదరాబాద్ నగరం...




శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :జంతు వ్యాక్సిన్ల తయారీలో అగ్రగామి సంస్థ అయిన వాక్సిండో హైదరాబాద్‌లో ఒక అత్యాధునిక వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2030 నాటికి హైదరాబాద్‌ను పౌల్ట్రీ వ్యాక్సిన్ తయారీకి ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. విదేశాలకు ఎగుమతి లక్ష్యం హైటెక్స్‌లో జరుగుతున్న పౌల్ట్రీ ఇండియా ఎక్స్‌పోలో పాల్గొన్న సందర్భంగా వాక్సిండో ఇండియా డైరెక్టర్ రంగారావు ఈ వివరాలను వెల్లడించారు. ఇక్కడ తయారయ్యే వ్యాక్సిన్లను దేశీయ అవసరాలతో పాటు, విదేశాలకు కూడా ఎగుమతి చేయాలన్న బృహత్తర లక్ష్యాన్ని కంపెనీ పెట్టుకుందని ఆయన తెలిపారు.కోళ్లకు సోకే కొత్త వ్యాధులు, వాటి నివారణ కోసం తమ సంస్థ ఆధునిక పరిశోధనలు నిర్వహించి, మరిన్ని నూతన వ్యాక్సిన్లను అభివృద్ధి చేస్తుందని రంగారావు స్పష్టం చేశారు.



# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన బీర్ల ఐలయ్యకు శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 27(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గా నియమితులైన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ హైదరాబాదులో కలిసి కార్యకర్తల సమక్షంలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ బిసి బిడ్డ బీర్ల ఐలయ్య కు డిసిసి ఇవ్వడం సంతోషం వ్యక్తం చేశారు, ఆయన నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.పార్టీలో ఆయన సుదీర్ఘ అనుభవం నిబద్ధత గుర్తించి ఈ కీలక పదవి ఇవ్వడం పట్ల పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు.నాయకులను ఇతర కార్యకర్తలు చూపిన అభిమానానికి ఐలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం మీ అందరి సహకారం ఉండాలన్నారు

# నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడలు ప్రారంభం




**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** వనపర్తి పట్టణంలోని చందపూర్ రోడ్డులో నారాయణ పాఠశాలలో ఈ రోజు నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడలు ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మహబూబ్ నగర్ ఎ జి యం వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ జయందర్ గౌడ్ పాల్గొని క్రీడల కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఒకటి నుంచి ఐదు తరగతి విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. ఈ పోటీల్లో కబడ్డీ, కోకో, రన్నింగ్ మొదలైన ఆటలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు ఎ జి యం వెంకట్ రెడ్డి,ప్రిన్సిపాల్ జయందర్ గౌడ్, మాట్లాడుతూ క్రీడలు నిత్య జీవితంలో ఎంతో దోహద పడతాయని విద్యార్థులకు తెలియజేశారు అలాగే క్రీడల వల్ల శారీరక ,మానసిక ఉల్లాసానికి క్రీడల అవశ్యకత ప్రభావం చూపుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బయందర్ గౌడ్, కోఆర్డినేటర్ రీనా గుప్తా , ఏవో శంకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ షర్మిక , ఉపాధ్యాయులు బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే మల్ రెడ్డి తోనే సాధ్యం-ఉక్కుల అశోక్



**చింతపల్లిగూడ, నవంబర్ 27(ప్రభాత సూర్య):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తోనే సాధ్యమవుతుందని, సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ సారథ్యంలో ఎమ్మెల్యే అహర్నిశలు కృషి చేస్తున్నారని దళిత చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ కొనియాడారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదిభట్ల మున్సిపాలిటీ 3వ వార్డు చింతపల్లిగూడ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జోగు శేఖర్, కొండ్రు రాములు, జోగు బాలయ్య, జోగు నర్సింహ, జోగు యాదయ్య, ఉడుతల రవి గౌడ్, జోగు జంగయ్య, జోగు మహేందర్, జోగు జంగయ్య,జోగు భాస్కర్‌తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తున్న బిస్లెరీ ఇంటర్నేషనల్ యాజమాన్యం

తొలగించిన కార్మికులను వెంటనే తీసుకోవాలి

పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్

బిస్లెరీ కార్మికులు చెట్ల ఆకులు తింటు వినూత్న నిరసన




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 27 :** బిస్లెరి ఇంటర్నేషనల్ పరిశ్రమ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్, యూనియన్ అధ్యక్షుడు అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. ఈరోజు ఐడిఏ పాశమైలారం లోని బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ వద్ద కార్మికులు చెట్ల ఆకులు తింటూ వినూత్నంగా ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ చట్టం ప్రకారం యూనియన్ ఏర్పాటు చేసుకుంటే తప్పేముందని అన్నారు. యూనియన్ పెట్టుకుంటే కక్ష సాధింపులు చేస్తూ కార్మికులను తొలగించడం చట్టానికి విరుద్ధం అని అన్నారు. కార్మికులను తొలగించి 27 రోజులు అయినా యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులకు విన్నవించిన ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. యాజమాన్యానికి తోత్తులుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.. తొలగించిన కార్మికులను బే షరతుగా వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమలో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిస్లెరీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులను సమీకరించి పోరాటం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో క్లస్టర్ సిఐటియు నాయకులు రాజు,శ్రీనివాస్,దుర్గయ్య, యూనియన్ జనరల్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,కోశాధికారి నవీన్, జాయింట్ సెక్రెటరీ అజయ్, కమిటీ సభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి

**నారాయణపురం, నవంబర్ 27(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ సమావేశాన్ని మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అవకాశం ఉన్నచోట సర్పంచులుగా వార్డు మెంబర్లుగా పోటీ చేయాలని సూచించారు. పార్టీ పరంగా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి విజయానికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేష్ గౌడ్ ,మండల పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి రామ్ రెడ్డి, కొలను వేణుగోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నీళ్ల జంగయ్య, మండల తెలుగు యువత నాయకులు యర్ర మహేష్, జగదీష్,చింటూ, నర్రి నరసింహ, బొల్లెపల్లి భగవంత్, కడ్తల స్వామి, వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, బొడ్డుపల్లి అంజయ్య, మొగుదాల రాములు, గట్టిల రాములు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని గెలిపించండి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, నవంబర్ 27(ప్రభాత సూర్య):** హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మిని ప్రజలందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి నర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దయ్యాల లక్ష్మి గతంలో గ్రామ ఎంపీటీసీగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందని ఆదర్శవంతమైన ఎంపిటిసి సభ్యురాలుగా పని చేసిందని తెలిపారు. గ్రామంలో సిపిఎం పార్టీ ప్రజల పక్షాన నిలబడి రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు, గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తుందని ఆ ఉద్యమాలలో, పోరాటాలలో దయ్యాల లక్ష్మి ముందుండి పని చేస్తుందని తెలిపారు. గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే గ్రామం పైన సమగ్రమైన అవగాహన ఉన్న నాయకురాలు, ప్రజల పక్షాన నిరంతరం పనిచేసే దయ్యాల లక్ష్మిని సర్పంచిగా గెలిపించాలని నర్సింహ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, సర్పంచ్ అభ్యర్థి దయ్యాల లక్ష్మి , శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య, సభ్యులు రాగాల రాజేశ్వర్, బండి శ్రీను, దయ్యాల మల్లేశం,తెల్జూరి మాణిక్యం, తొటకూరి గణేష్, కుసుమ మదు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం అడ్వకేట్ లాల్ జాన్ పాషా కు న్యాయ సేవ రత్న అవార్డు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నందు తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ సేవా రత్న అవార్డ్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ మరియు బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ విచ్చేసారు. స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ మంద మురళీధర్ ఖమ్మం నుండి హాజరైన న్యాయవాది షేక్ లాల్ జాన్ పాషా ను శాలువ తో న్యాయ సేవరత్న అవార్డుతో సన్మానించారు. బీసీ ఫెడరేషన్ కులాల సమితి అధ్యక్షులు బెల్లపు దుర్గారావు ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్ నూర్ బాష్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు న్యాయ సేవా అవార్డ్స్ కమిటీ చైర్మన్ షేక్ సయ్యద్ భాషా చిట్యాల శ్వేత ఐలమ్మ బీసీ ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు షేక్ జానీ బేగం మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ సఖినాబీ అడ్వకేట్ షేక్ మల్సూర్ ఖమ్మం జిల్లా నాయకులు షేక్ సిద్దు భాషా షేక్ లాల్ సాహెబ్ షేక్ ఫరీద్ షేక్ దుర్గా సాహెబ్ షేక్ సైదా హుస్సేన్ షేక్ లాల్ సాహెబ్ షేక్ మీరాబీ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా శీలం వెంకటలక్ష్మి ఖరారు

నేలకొండపల్లి సర్పంచ్ గా శీలం వెంకటలక్ష్మి గెలుపు నల్లేరు పై నడకే





**ఖమ్మం ( సూర్య ప్రతినిధి):** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో మేజర్ గ్రామ పంచాయతీ నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రస్తుత ఎంపీటీసీ శీలం వెంకటలక్ష్మి పేరు ఖరారైంది. వెంకటలక్ష్మి గతంలో నేలకొండపల్లిలో ఎంపీటీసీగా రెండుసార్లు ఒకసారి బిఆర్ఎస్ మరోసారి ఇండిపెండెంట్ గా ఏకపక్షంగా విజయం సాధించారు.గత సర్పంచ్ ఎన్నికల్లో తన చిన్న కుమారుడు దుర్గా ప్రసాద్ స్వాతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి ప్రధాన రాజకీయ పార్టీలతో పోటీపడి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. గత కొన్ని ఏళ్లుగా ఆధ్యాత్మిక ఉత్సవాలలో ప్రజా సేవలో ముందున్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆపద వచ్చిన ఆదుకునే మనస్తత్వం కలవారు. దీంతో నేలకొండపల్లిలో శీలం వెంకటలక్ష్మి అంటే ఒక బ్రాండ్ గా పేరు ఉన్నది. గత 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని మహిళా నేత గా పేరు తెచ్చుకున్నారు. అధికార పార్టీ ఏలాంటి ప్రలోభాలు పెట్టిన తను నమ్ముకున్న పార్టీ కోసం తనపై నమ్మకం ఉంచిన ప్రజల కోసం పనిచేశారు.నేలకొండపల్లిలో ప్రత్యర్థి పార్టీలకు ఆమెపై పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా కరువైనారు.శీలం వెంకటలక్ష్మి పేరు సర్పంచ్ అభ్యర్థిగా ఖరారు కాగానే గెలుపు ఏకపక్షం గా ఉంటుందన్న టాక్ సైతం వినిపిస్తుంది.నేలకొండపల్లిలో సర్పంచ్ గా శీలం వెంకటలక్ష్మి గెలుపు నల్లేరు పై నడకేనని రాజకీయ నాయకులు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## సర్వే నెంబర్ 126లో సుమారు 400 గజాల ప్రభుత్వ భూమి కబ్జాని ఆడుకున్న రెవెన్యూ అధికారులు

**తుర్కయంజాల్,నవంబర్ 27, ప్రభాత సూర్య:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్‌లో కబ్జారాయుళ్లు బరితెగించారు. సర్వే నెంబర్ 126లోని సుమారు 400 గజాల ప్రభుత్వ భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశారు. ప్రభుత్వ భూమిని యథేచ్ఛగా కబ్జా చేసి అందులో ఏకంగా ఇంటి నిర్మాణం చేపట్టారు. ఫిర్యాదు అందుకున్న రెవెన్యూ అధికారులు గురువారం రోజున కబ్జాను అడ్డుకున్నారు. కబ్జా చేసిన స్థలం చుట్టూ గుంత తవ్వి రక్షించారు. కట్టడం దగ్గర ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేశారు. నిర్మాణంపై కోర్టు స్టే ఉండటంతో కూల్చే ప్రయత్నం చేయనట్టు తెలుస్తోంది.అయితే, కబ్జాను అడ్డుకునే సమయంలో అక్రమ నిర్మాణం చేపట్టిన స్వామి, విజయ్‌కుమార్... బెదిరింపులకు గురిచేశారు. కబ్జాను ఆపాలని కోరిన తమపై బూతులతో రెచ్చిపోయారని రెవెన్యూ అధికారులు తెలిపారు. తాము ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం ఆపబోమని, మీకు దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరించారన్నారు. తిరిగి తమపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారని వాపోయారు.



## స్తానిక పోరుకు మొదలైన నామినేషన్ల పర్వం..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్27:** హత్నూర మండలం లో మొదటి విడత ఎన్నికల్లో బాగంగా గురువారం నామినేషన్ల (పర్వం)ప్రక్రియ మొదలైంది.గురువారం మండలంలోని ఆయా గ్రామాల సర్పంచి అభ్యర్థులు,వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.వీటిలో సర్పంచి అభ్యర్థులు20 మంది కాగ వార్డు సభ్యుల అభ్యర్థులు 29 మంది నామినేషన్లు వేశారనీ అధికారులు పేర్కొన్నారు. ఈ రోజు హత్నూర మండలం మాజీ ఎంపీ పి పి వావిలాల నర్సింలు సతీమణి అయిన వావిలాల సంగీత దౌల్తాబాద్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచి అభ్యర్థినిగా నామినేషన్ దాఖలు చేశారు.ఆమె వెంట మాజీ హత్నూర మండల ఎంపీ పి పి వావిలాల నర్సింలు,మండల యువన విభాగం నాయకుడు తుమ్మలపల్లి కిశోర్, సాజిద్,శేఖర్ గౌడ్ ఉన్నారు.







# దేవాలయాలలో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

తుర్కయంజాల్,నవంబర్ 27, ప్రభాత సూర్య:: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు.గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ లక్ష్మిమెగా టౌన్ షిప్ లో శ్రీ కోదండ రామ చంద్రమౌళిశ్వర స్వామి దేవాలయాల నిర్మాణ కార్యక్ర మానికి ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విచ్చేసి భూమి పూజా చేశారు. వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్,కోశిక ఐలయ్య,కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,సామ భీంరెడ్డి,మెత్తరి దర్శన్,మర్రి మహేందర్ రెడ్డి,రేవలి యాదగిరి,ఆలయ నిర్మాణ అధ్యక్షులు బారు శ్రీనివాసరావు, కాలనీ అధ్యక్షులు ఆంజనేయులు, కాలనీ పెద్దలు పురుషోత్తం రెడ్డి, సందీప్ రెడ్డి,పి రంగయ్య, శ్రీధర్, మహేష్,కొండలు యాదవ్, వెంకటేశ్వరరావు,ధర్మేష్, రాధాకృష్ణమూర్తి,జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం





## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## చేర్యాల జెడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్.

## మంచి ఫలితాలు సాధించి జిల్లా ప్రతిష్ట పెంచాలి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 27:** కంది మండలం , చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో జరుగుతున్న బోధనా పద్ధతులను పరిశీలించి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు పూర్తయింది, రెగ్యులర్, ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతు న్నాయి అన్నవిషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని, చక్కగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు . విద్యార్థులందరికీ ప్రతిరోజూ స్నాక్స్ అందుతున్నాయా, మిడ్‌డే మీల్ నాణ్యత ఎలా ఉంది, అనే విషయాలపై ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరాతీసారు.పాఠశాల హాజరు శాతం, పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్, మాక్ టెస్టులు ఎంతవరకు నిర్వహిస్తున్నారన్న అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత క్రమశిక్షణతో చదువుకోవాలని కలెక్టర్ సూచించారు . ఈసారి మంచి మార్కులు సాధించి పాఠశాల పేరును ,జిల్లా పేరును ఉన్నతంగా నిలబెట్టాలని అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అకడమిక్ సపోర్ట్ అందించాలని సూచించారు . కలెక్టర్ వెంట విద్యా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

## పి . ప్రావీణ్య , జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్

## సాధారణ ఎన్నికల పరిశీలకుని తో కలిసి కౌలంపేట, కాశీపూర్ నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన.

## ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచన





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 27 :** నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లాలోని కంది మండలం కౌలంపేట, కాశీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నామినేషన్ దరఖాస్తు ఫారాలు, సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు.నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా రిటర్నింగ్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులు తప్పనిసరిగా జీరో బ్యాంక్ బ్యాలెన్స్ అకౌంట్ వివరాలను సమర్పించాలని, వాటిని కచ్చితంగా నామినేషన్ల ప్రక్రియ మూసేలోపు అందజేసేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు తెలిపారు. సంగారెడ్డి డివిజన్ లోని ఏడు మండలాలలోని 136 గ్రామపంచాయతీలకు సంబంధించి మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాలలో గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు, 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్లు అందుబాటులోకి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రెండు టీంలు తమ పరిధి గ్రామాలలో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు కలెక్టర్ వివరించారు . ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ , హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎవరైనా పిర్యాదు లు ,సందేహాలు ఉన్నట్లతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155 , హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721 , లలోసంప్రదించవచ్చునని తెలిపారు . కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ ముదిరాజ్ నూతన గృహ ప్రవేశ వేడుకల కార్యక్రమంలో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , బండారు మహేందర్ ముదిరాజ్, తాండ్ర రాంచందర్ గౌడ్ , దోర్నాల రవికుమార్ గౌడ్ లతో కలిసి బండారు శ్రీనివాస్ ముదిరాజ్ మియాపూర్ గ్రామంలో నిర్మించిన నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్నారు. బండారు శ్రీనివాస్ ముదిరాజ్ దంపతుల కి ఈ సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అభివృద్ధి, శాంతి,సమృద్ధిని సూచించే చెట్టు మొక్కను బహూకరించారు.ఈ కార్యక్రమంలో వంశీ, రత్నాచారి, సతీష్, కామినేని శ్రీనివాస్, ప్రముఖ సంఘ సేవకులు బిల్డర్ శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# వెల్మకన్నె కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా రావుల స్వప్న-రమేష్ నామినేషన్ దాఖలు



**గట్టుపల్ ప్రభాత సూర్య నవంబర్. 27:**గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన.స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గట్టుప్పల్ మండలం జనరల్ మహిళ కి రిజర్వేషన్ కేటాయించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరపున రావుల స్వప్న రమేష్ ని పార్టీ అభ్యర్థిగా ప్రకటిస్తూ ఈరోజు మొదటి సెట్ నామినేషన్ను గట్టుపల్ గ్రామపంచాయతీలో ఎన్నికల అధికారికి అందించారు. ఈ సందర్భంగా స్వప్న-రమేష్ మాట్లాడుతూ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా చూస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను: సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్: గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.



# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

### పవన్ వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### మావి పండగ చీరలు...

# రేవంత్ వన్నీ ఓట్ల చీరలు

### మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శలు

**సిద్దిపేట, ప్రభాత సూర్య :** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు మరోమారు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి



ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. నవంబరు 29.. చరిత్రను మలుపుతిప్పిన రోజన్నారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. రాష్ట్ర సాధనకు ఉద్యమగడ్డ అయిన సిద్దిపేటలో 1,531 రోజుల పాటు దీక్షలు కొనసాగటం చరిత్ర అన్నారు. నవంబరు 29 నుంచి డిసెంబరు 9 వరకు నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు.

# పంచాయితీ ఎన్నికల నేపథ్యం

### లీగల్ సెల్ ఏర్పాటు చేసిన పంచాయితీరాజ్ విభాగం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్ చర్యలు చేపట్టింది. సర్పంచ్‌లు, వార్డు మెంబర్ల ఎన్నిక కోసం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనరేట్‌లో ప్రత్యేక లీగల్ సెల్ ఏర్పాటు చేశారు. ఈ లీగల్ సెల్‌ను ముగ్గురు సూపరింటెండెంట్ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తుంటారు. ఎన్నికల్లో రిజర్వేషన్లను సవాలు చేస్తూ కోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో లీగల్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికలు నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేసే విధంగా, ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా వెంటనే చర్యలు తీసుకునేలా జిల్లాలతో లీగల్ సెల్ సమన్వయం చేయనుంది. కేసులకు సంబంధించిన వివరాలు, సూచనలను 24 గంటల్లోపుగా అదనపు అడ్వొకేట్ జనరల్, గవర్నమెంట్ ప్లీడర్‌కి నివేదించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఎన్నికల ప్రక్రియ నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తి చేయడంతో పాటూ కోర్టు కేసులు ఎన్నికలను ప్రభావితం చేయకుండా ఉండేందుకు ఈ ప్రత్యేక సెల్ అన్ని జిల్లాలను సమన్వయం చేస్తుంది. అలాగే ప్రతి జిల్లాలో కోర్టు కేసులను పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన లీగల్ సెల్‌తో సమన్వయం చేసుకోవాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణ ఉద్యమసత్తా చాటుదాం

### దీక్షా దివస్‌తో రేవంత్‌కు బుద్ధి చెబుదాం

### మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపు

**నిజామాబాద్, ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్రం ఉనికిలో ఉన్నదని అంటే అది 29 నవంబర్ 2009 నాడు కేసీఆర్ చేసిన దీక్ష ఫలితమేనని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈసందర్భంగా దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు జీవన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన దీక్షా దివస్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగలా గణెశ్ గుప్తా, మాజీ ఎమ్మెల్సీ విజిగౌడ్, అయేషా,జిల్లా నాయకులు నూడా ప్రభాకర్, సిర్ప రాజు, సత్య ప్రకాష్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ... తనకున్న అన్ని పదవులను త్యాగం చేసి ,14 ఏండ్లు సుదీర్ఘ పోరటము చేసి చివరకు చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణ అస్తిత్వానికి భంగం కలిగించే విధంగా ఆంధ్ర పెత్తందారిల మోచేతి నీళ్లు త్రాగుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మంట కలిపే విధంగా రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతున్నదని మండిపడ్డారు. 20 సంవత్సరాలుగా తెలంగాణ సమాజం యావత్తు దేవత గా పూజించినటువంటి



తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం,తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మ ను మాయం చేయడం, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ అమరవీరులను స్మరించుకొనేందుకు కేసీఆర్ కట్టించిన తెలంగాణ అమరుల స్మారక జ్యోతి ప్రాంగణానికి తాళం వేయడం వంటివన్నీ రేవంత్ దుష్టపాలనకు నిదర్శనమని అన్నారు. గోదావరి మరియు కృష్ణలో మన నీళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొంగలించుకపోతుంటే మన నీళ్ల కోసం మనం కొట్లాడే సందర్భంలో చంద్రబాబు నాయుడు దగ్గర బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇరిగేషన్ సెక్రటరీ గా పని చేసిన ఆదిత్యనాతన్ అనే ఐఏఎస్ ఆఫీసర్ ని ఇప్పుడు మన తెలంగాణ ఇరిగేషన్ శాఖ కు సలహాదారుడిగా నియమించడం లాంటి ఎన్నో రేవంత్ రెడ్డి నిర్ణయాలు తెలంగాణ ఆస్థిత్వానికి ఉనికికి భంగం కలిగించేవే అన్నారు. అందుకే తెలంగాణ ఆస్థిత్వాన్ని తెలంగాణ ఉనికిని కాపాడుకోవడం కోసం తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉద్యమ స్ఫూర్తితో పోరాడవలసిన సందర్భం ఇదని అన్నారు. ఇప్పుడు తెలంగాణ సమాజంలో మళ్ళీ ఆ ఉద్యమ స్ఫూర్తిని రగిలించడానికి తెలంగాణ ఉద్యమ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినటువంటి కేసీఆర్దీక్ష ను తెలంగాణ సమాజానికి మళ్ళీ ఒకసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ నెల 29 న జరిగే దీక్ష దివస్ కార్యక్రమానికి జిల్లాలోని ప్రతి మండలం నుండి 100 మంది కార్యకర్తలు, నిజామాబాద్ కార్పొరేషన్ ప్రతి డివిజన్ నుండి 50 మంది కార్యకర్తల చొప్పున 5000 పై చిలుకు తరలివచ్చి తెలంగాణ ఆస్థిత్వానికి భంగం కలిగిస్తున్నటు వంటి రేవంత్ రెడ్డి కి చెమటలు పట్టే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వేముల కోరారు.

# ఉప్పల్ కురుమనగర్‌లో సీవరేజ్ ప్లాంట్

### ప్రభుత్వ నిర్ణయంపై మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఫైర్

### అవసరం లేని చోట ప్లాంట్ పెట్టడంపై ఆగ్రహం

### కాలనీ వాసులతో కలసి ఆందోళన కార్యక్రమం

**హైదరాబాద్, ప్రభాత సూర్య** ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు సంబంధంలేని ఎస్ టి పి ప్లాంట్‌ను ఉప్పల్ కురుమనగర్ లో పెట్టడాన్ని బిజెపి నేత, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్. వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఇక్కడి ప్రజలకు ఏమి ఉపయోగమని నిలదీసారు. ఉప్పల్ హిల్స్, కురు నగర్‌లో ప్రభుత్వం తలపెట్టిన ఎస్ టి పి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు వ్యతిరేకంగా ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం ఛలో కురుమ నగర్ కార్యక్రమం నిర్వహించారు. కురుమ నగర్, ఉప్పల్ హిల్స్, లక్ష్మి నగర్ ల ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ప్రజా ఆరోగ్యలతో ఆటలాడుతున్నారని ప్రభాకర్ మండిపడ్డారు. కురుమ నగర్‌లో కాలనీ వాసులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వంతో నిర్మాణం చేపట్టేందుకు నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. మురికి నీటిని శుద్ధి చేసి కాలువలు చెరువుల్లోకి పంపే విధంగా అనువైన స్థలాన్ని కేటాయించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు కమిషన్ల కోసం కక్కుర్తి పడి సహజ సూత్రాలకు విరుద్ధంగా కురుమ నగర్ లో ప్లాంటును నిర్మిస్తున్నారని ఆయన




ఆరోపించారు. అవినీతిపరులైన అధికారుల కారణంగా ప్లాంట్ నిర్మాణ వ్యయం సైతం 20 కోట్ల అదనపు భారం పెరుగుతుందని ఆయన ఆరోపించారు. అధికారుల తీరును దుయ్యబడుతూ ఆయన కురుమ నగర్ ప్రజలను చైతన్యం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాంటును వేరే చోటికి తరలించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ ఉద్యమాన్ని నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు. త్వరలో ఉన్నతాధికారులకు వాస్తవ విషయాలను వివరిస్తామని అయినప్పటికీ చర్యలు తీసుకొని పక్షంలో పోరాటానికి సిద్ధమవుతామని ప్రభాకర్ హెచ్చరించారు. ఉప్పల్ హిల్స్ లో ఎంపిక చేసిన స్థలం కింద చెరువు గాని పైన కాలువ గాను లేదని ఇది కేవలం ప్రాజెక్టు వ్యయం పెంచి తద్వారా కాంట్రాక్టుల ద్వారా డబ్బులు దండుకునే కార్యక్రమం తప్ప మరోటి కాదని పేర్కొన్నారు. ఎస్ టి పి స్థలాన్ని మాత్రమే మార్చాలని వేరేచోట ఈ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్, రావుల బాలకృష్ణ గౌడ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, దేవసాని బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

# మర్డర్‌ను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరణ

### దర్యాప్తులో హత్యగా తేల్చిన పోలీసులు

### గద్వాల జిల్లాలో మాజీ సర్పంచ్ హత్య కేసు ఛేదన

**గద్వాల, ప్రభాత సూర్య** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఓ మాజీ సర్పంచ్ కేసును పోలీసులు ఛేదించారు. ఇది హత్యగా ధృవీకరించారు. ఓ పక్కా ప్లాన్ ప్రకారం మాజీ సర్పంచ్‌ను మట్టుపెట్టారని గుర్తించారు. బొలెరో వాహనం వెనుక నుంచి ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ మాజీ సర్పంచి ఇటీవల ప్రాణాలు కోల్పోయారు. అంతా రోడ్డు ప్రమాదమని భావించారు. కుటుంబ సభ్యులు మాత్రం ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా అనుమానించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి వారం రోజుల్లో కేసును ఛేదించారు. పైకి కనిపిస్తున్నట్లు అది ప్రమాదం కాదని.. రూ.25 లక్షలు సుపారీ ఒప్పందం కుదుర్చుకుని, నెల రోజులు రెక్కీ నిర్వహించి.. పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా నిర్ధరించారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడిని సుపారీ గ్యాంగ్‌తో హత్య చేయించడం జిల్లాలో సంచలనం రేపింది. కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈనెల 21న నందిన్నె మాజీ సర్పంచి చిన్నభీమ రాయుడు ద్విచక్ర వాహనంపై గద్వాల నుంచి సొంతూరు నందిన్నెకు బయల్దేరారు. వెనుక నుంచి వచ్చిన బొలెరో ఆయన్ను బలంగా ఢీకొట్టింది. కొద్ది దూరం వాహనం సహా లాక్కెళ్లింది. ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో ముందు భాగంలో బైక్ ఇరుక్కు పోయింది. దీంతో డ్రైవర్ సహా.. అందులో ఉన్నవారంతా పరారయ్యారు. ఈ ఘటనను తొలుత ప్రమాదంగా భావించారు. కానీ, కుటుంబ సభ్యులు మాత్రం ప్రమాదం జరిగిన తీరు చూసి ఉద్దేశ్య పూర్వకంగానే ఢీ కొట్టారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసిన పోలీసులు వారం రోజుల్లో ప్రమాదం వెనక మిస్టరీని ఛేదించారు. రూ.25లక్షల సుపారీ కుదుర్చుకుని పక్కా ప్రణాళిక ప్రకారం చేసిన హత్యగా పోలీసులు నిర్ధరించారు. నందిన్నె గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అలియాస్ కురువ వీరన్నకు.. మృతుడు చిన్నభీమ రాయుడికి మధ్య భూ వివాదాలు, రాజకీయ కక్షలు ఉన్నాయి. వీరన్న రైస్ మిల్లులో అక్రమాలపై అధికారులు సోదాలు నిర్వహించి కేసు నమోదు చేశారు. దీంతో చిన్నభీమ రాయుడిపై వీరన్న మరింత కక్ష పెంచుకున్నాడు. ఆయన్ను హత్య చేయించేందుకు కర్నూలుకు చెందిన ఈశ్వరయ్య గౌడ్‌తో రూ.25 లక్షలు సుపారీ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. హత్యచేసి దాన్ని ప్రమాదంగా చిత్రీకరిస్తే నేరం తమపైకి రాకుండా ఉంటుందని ప్రణాళిక రచించాడు. నెలరోజులు రెక్కీ నిర్వహించారు.

# ఢిల్లీలో ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్

### డ్రగ్ కార్టెల్‌లో ఉన్న 50మంది నైజీరియన్ల అరెస్ట్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** దేశరాజధాని ఢిల్లీ తెలంగాణ ఈగిల్ టీమ్ భారీ ఆపరేషన్ చేపట్టి డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్న 50 నైజీరియన్లను పట్టుకుంది. వీరంతా వీసా గడువు ముగిసినా మనదేశంలో తిష్టవేసి కూర్చుకున్నారు. మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషిచేస్తున్న ఈగల్ పోలీసులు ఈ భారీ ఆపరేషన్ల పూర్తి చేశారు. దిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. దిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో దిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి వందమంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది. ముందస్తు పక్కా సమాచారంతో ఈగిల్ బృందం అక్కడి పోలీసుల సహకారంతో దీనిని చేపట్టింది. నైజీరియన్లను విచారిస్తే మరిన్ని వివరాలు రాబట్టవచ్చని అధికారులు భావిస్తున్నారు.

# ఓటు బ్యాంక్ రాజకీయాలతో ప్రమాదం !

**భా**రతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాదులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డుకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్‌వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం



పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్‌తో ఈ మాడ్యూల్ టచ్‌లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్‌లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్‌తో పాటు అన్సర్ ఘజ్వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌లో డాక్టర్ ఉమర్‌తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్‌తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్‌ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్‌లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ ఐ20, ఎకోస్పోర్ట్‌తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్‌ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్‌తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్‌లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్‌లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు.

# నలుదిశలా తిరుమల ఆధ్యాత్మిక వైభవాన్ని చాటాలి

## ప్రధాన ఆలయాల్లో తిరుమల తరహా విధానాలు

## శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు..

## టీటీడీపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

**ప్ర**పంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు. మందులను నేరుగా తయారీదారుల నుంచే కొనుగోలు చేయాలని, అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.రాబోయే వైకుంఠ ఏకాదశికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎం టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులు అన్ని భాషల్లోనూ దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని, వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలన్నారు. తిరుమల కొండలపై జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దివ్య ఔషధవనం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పుష్పజాతుల మొక్కలను నాటాలని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మించ తలపెట్టిన 5,000 దేవాలయాల డిజైన్లను మార్చి, వాటిలో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిర్మాణాలను టీటీడీ పాలకమండలి సభ్యులతో కూడిన కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. కొత్త ఆలయాలతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ ఆలయాల నిర్మాణం జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అసోంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 10 ఎకరాలు కేటాయించారని తెలుపగా, మరింత స్థలం కోసం తాను స్వయంగా మాట్లాడతానని సీఎం బదులిచ్చారు.

**తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యాయని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్‌ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు.**




# గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !

రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు. చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ

ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది. సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# ఓ ఆటగాడి కథ

విజయ రామరాజు టైటిల్ రోల్‌లో రూపొందిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వంలో శ్రీని గుబ్బల నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 29న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా యాంథమ్‌ని విడుదల చేశారు. చిత్ర సంగీతదర్శకుడు విఘ్నేష్ భాస్కరన్ స్వరపరచిన ఈపాటకు విక్రాంత్ రుద్ర సాహిత్యం అందించారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్‌పాయ్ ఆలపించారు. విజయ రామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌కి సంబంధించిన విజువల్స్ ఈపాటలో కనిపిస్తాయి. ఓ కబడ్డీ ప్లేయర్ నిజ జీవిత కథతో ఈ చిత్రాన్ని రూపొందించారు. "ఎమోషనల్ కథాంశంతో రూపొందించిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తుందనే నమ్మకం ఉంది" అని దర్శక%-%నిర్మాతలు పేర్కొన్నారు.







## ఆ హీరోయిన్‌ని దారుణంగా విమర్శించిన మృణాల్.. కౌంటర్ ఇచ్చిన బిపాసా

తెలుగు ప్రేక్షకుల మదిలో సీతా మహాలక్ష్మిగా నిలిచిన మృణాల్ ఠాకూర్, ఇటీవల సినిమాల కంటే ఎక్కువగా వ్యక్తిగత విషయాలతో హాట్ టాపిక్ అవుతున్నారు.అక్కినేని సుమంత్‌తో పెళ్లి అంటూ వచ్చిన గాసిప్స్‌కి, ధనుష్‌తో డేటింగ్ అంటూ బాలీవుడ్‌లో చక్కర్లు కొట్టిన వార్తలకు క్లారిటీ వచ్చినట్లు కనిపించినా%ౌ% తాజాగా ఆమె పాత వీడియో ఒకటి వెలుగులోకి వచ్చి మళ్లీ చర్చనీయాంశంగా మారింది. "బిపాసా కంటే నేనే అందంగా ఉంటాను" అంటూ చేసిన కామెంట్స్ వైరల్ అయ్యాయి. మృణాల్ టీవీ సీరియల్స్‌లో నటిస్తూ కెరీర్ ప్రారంభించిన కాలంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో బిపాసా బసుపై కాస్త ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఎవరైనా కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకోవాలనుకుంటే%ౌ% బిపాసాను చేసుకోండి! నేను బిపాసా కంటే బెటర్‌గా ఉంటాను. ఆడవాళ్లు తనలా నాజుగ్గా ఉండాలని.. బిపాషా మాదిరి కండలు తిరిగిన వారిలా ఉండకూడదని.. ఆమెను చూస్తే మగవారిలా అనిపిస్తుందని మృణాల్ కామెంట్ చేసింది. ఇప్పుడు ఈ కామెంట్స్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇది చాలా పాతదే అయినా ఇప్పుడు తెరపైకి వచ్చింది.ఈ వీడియో వైరల్ అవుతున్న నేపథ్యంలో బిపాసా బసు తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ఓ మోటివేషనల్ కోట్ షేర్ చేశారు. బలమైన స్త్రీలు ఒకరికొకరు మద్దతుగా నిలబడాలి.మహిళలు బలంగా కనిపించడం తప్పు కాదు.శారీరక, మానసిక బలం కోసం కండలు అవసరం. పాతకాలపు ఆలోచనలు మార్చండి అనే కొటేషన్ పెట్టింది. నెటిజన్ల అభిప్రాయం ప్రకారం, ఇది మృణాల్ వ్యాఖ్యలకు కౌంటర్ లా ఉందని భావిస్తున్నారు.బిపాసా, ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోతో కలిసి ఉన్న వీడియోను కూడా అదే సమయంలో షేర్ చేయడం గమనార్హం. ఇది చూసిన కొంతమంది అభిమానులు.. "తన స్థాయిని చూపించేందుకే ఈ వీడియో పెట్టిందా?" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అయితే సోషల్ మీడియాలో ఈ విషయంపై ట్రోల్ నడుస్తున్న క్రమంలో మృణాల్ స్పందించింది. 19 ఏళ్ల వయస్సులో సిల్లీ విషయాల గురించి మాట్లాడాను. అప్పుడు అవి ఎంత బాధిస్తాయో తెలియదు. మెచ్యూరిటీ లేదు.మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నా. ఒకరిని బాధించడం, ఒకరిని ఇబ్బంది పెట్టాలనేది నా ఇంటెన్షన్ కాదు. ఫ్రెండ్స్‌తో చిట్ చాట్ విషయంలో కాస్త హద్దులు దాటి ఇలా జరిగింది. క్షమించండి అని మృణాల్ పేర్కొంది.



## మిడిల్ క్లాస్ కుర్రాడు

అమర్‌దీప్, సైలీ జంటగా నటించిన చిత్రం 'సుమతీ శతకం'. కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో ఎమ్‌ఎమ్ నాయుడు దర్శకత్వంలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా నుంచి అమర్ దీప్ ఫస్ట్‌లుక్‌పోస్టర్ విడుదల చేశారు. "ఈ చిత్రంలో ఓ మిడిల్ క్లాస్ కుర్రాడిలా అమర్‌దీప్ కనిపిస్తారు. దసరాకి ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలనే లక్ష్యంతో ఉన్నాం" అని చిత్రబృందం పేర్కొంది.


## అడవుల్లో సాహసం



సాహసం చేయడానికి సై అంటూ కథానాయిక సంయుక్త అడవి బాట పట్టారు. దట్టమైన అడవుల్లో ఆమె ట్రెక్కింగ్‌కి వెళ్లారు. అందులోనూ వర్షం కురుస్తుండగా ధైర్యంగా ఈ సాహస యాత్ర చేశారు సంయుక్త. ఈ సాహస యాత్రకి సంబంధించిన ఫొటోలను అభిమానుల కోసం తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారామె. "దట్టమైన పచ్చని అడవిలో ప్రకృతి ఒడిలో ట్రెక్కింగ్ అంటే సాహసమే. పైగా వర్షం కురుస్తుండగా ట్రెక్కింగ్‌కి వెళ్లడం ఎంతో మధురానుభూతి. ఈ ట్రెక్కింగ్‌లో ఎన్నో చెప్పలేనన్ని సంతోషాలు, థ్రిల్‌కి గురిచేసే అంశాలున్నాయి. ఇలాంటి గొప్ప అనుభవాలు మీకు ఎదురయ్యాయా?" అంటూ రాసుకొచ్చారు సంయుక్త. ఇక ఆమె నటిస్తున్న తాజా సినిమాల విషయానికొస్తే... తెలుగులో 'అఖండ 2, స్వయంభు, నారీ నారీ నడుమ మురారి, విజయ్ సేతుపతి హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వం వహిస్తున్న చిత్రంలో నటిస్తున్నారు. అలాగే హిందీ, తమిళ, మలయాళ సినిమాలు చేస్తున్నారు.

## థ్రిల్లర్ జానర్‌కి సై?

'నిన్ను కోరి' (2017), 'మజిలీ' (2019), 'ఖుషి' (2023) వంటి ప్రేమకథా చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన దర్శకుడు శివ నిర్వాణ కాస్త రూట్ మార్చి ఓ థ్రిల్లర్ కథను సిద్ధం చేసుకున్నారు. ఇటీవల ఈ స్టోరీని హీరో రవితేజకు వినిపించగా ఆయన ఈ సినిమా చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారట. ఈ థ్రిల్లర్ జానర్ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనుందని ఫిల్మ్‌నగర్ సమాచారం. అయితే ప్రస్తుతం రవితేజ చేతిలో కిశోర్ తిరుమల దర్శకత్వంలోని 'అనార్కలి' (వర్కింగ్ టైటిల్), భాను భోగవరపు డైరెక్షన్‌లోని 'మాస్ జాతర' సినిమాలు ఉన్నాయి. ఈ రెండు సినిమాల చిత్రీకరణలు పూర్తయిన తర్వాత శివ నిర్వాణతో చేయాల్సిన సినిమాపై ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.





## గ్యాంగ్‌స్టర్ ప్రేయసి

షాహిద్ కపూర్ హీరోగా విశాల్ భరద్వాజ్ దర్శకత్వంలో ఓ గ్యాంగ్‌స్టర్ మూవీ రానున్న సంగతి తెలిసిందే 1990 నేపథ్యంలో ముంబై మాఫియా నేపథ్యంలో సాగే ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనేప్రారంభం కానుంది. అయితే ఈ సినిమాలో మాఫియాతో పాటుగా ప్రేమ సన్నివేశాలు కూడా చాలా కీ^ంగా ఉండబోతున్నాయని బాలీవుడ్ సమాచారం. ఇందుకు తగ్గట్లుగా విశాల్ భరద్వాజ్ నటీనటుల ఎంపికపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా తెలుస్తోంది.ఈ సినిమాలోని హీరోయిన్స్ పాత్రల కోసం త్రిప్తి దిమ్రి, దిశా పటానీలను ఎంపిక చేసుకున్నారట మేకర్స్. షాహిద్ కపూర్, త్రిప్తి దిమ్రి జోడీగా నటించనున్నారని బాలీవుడ్ సమాచారం. అంతేకాదు... ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో విక్రాంత్ మెస్సే, రణ్‌దీప్ హుడా, నానా పటేకర్, అవినాష్ తివారి నటించనున్నారని సమాచారం. షాహిద్ కపూర్, విక్రాంత్ మెస్సే, రణ్‌దీప్ హుడా వంటి పాపులర్ హీరోలు ఈ సినిమాలో భాగం కావడంతో ఈ మూవీపై అంచనాలు ఏర్పడుతున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.